జాజిమల్లెలు

"అయ్యో! అలా ఉన్నావేమిటి కమలా?" డాక్టర్ రామారావు నిలువుటద్దంలో చూసుకొంటూ డెస్పేసు కొంటున్న వాడల్లా సంభ్రమాశ్చర్యాలతో ఈజీ చెయిర్ లో నీరసంగా కళ్ళు మూసుకొని పరధ్యానంగా అదోలా ఉన్న భార్యను దేశించి అన్నాడు.

"ఎలా ఉన్నాను?...." భర్త పిలుపుతో ఆలోచనల మైరంలోంచి బయటపడి రామారావు వైపు చూస్తూ పేలవంగా నవ్వేసింది కమల.

"మరి.... యింకా తయారు కాలేదేం?.... ఊ.... పైమయింది! ఆపరేషన్.... కూడా....త్వరగారా !" హడావుడి చేసాడు రామారావు.

"యివాళ రోజు మూడిరిగా హుషారుగా లేదు కమల సంట్లో బాగానే లేదేమో! మరీ ఈ మధ్య క్షణం తీరిక కూడా లేకుండా ఉన్నది. రెస్ట్ తీసికోమంటే వింటేగా "నాకు అలా కష్టపడటంలోనే

కథానిక

ఉంటుంది. ఆనందం! అంటుంది డాక్టర్ కమలాదేవి.. నిజంగా తన అదృష్టమే, కమల తన జీవితంలో కడుగు పెట్టడం.

యింతలో కమల శాలివవ్వడి రామారావును జాస్యా ప్రపంచంలోకి లాగ్కొచ్చింది.

"యివాళ డాక్టర్ గారు కూడా ఏదో ఆలోచనలో ఉన్నట్లున్నారే !.... లేవండి పైమయింది! ఆపరేషన్ కూడా! కిల కిలా నవ్వింది, కమల తోళ్ళు తొడుక్కొంటూ.

రామారావు కర్థం కాలేదు. మనసు ప్రవృత్తి తడికలో మారధ లో అంతర్యం ఏమిటో ఎప్పుడూ యే. ఈ ఆడవాళ్ళకు యివ్వడువున్న చిత్తం యింకా స్థిరపటికి ఉత్పదని.

"పరేగానీ! ఏమిటి. ఇలా ఉన్నావు. అక్కడ ఆపరేషన్ సవ్యంగా జరిగేనా?" కమల గులాబి రంగు చుబుకాన్ని తర్జనితో మెల్లిగా పొడుస్తూ గలగలా నవ్వేశాడు రామారావు.

"యిలా చేస్తుంటే మాత్రం పవ్యంగా జరుగుతుందేమిటి? అల్లరి పిల్లాడిలా అలస్యం చేయక నడవండి త్వరగా! నవ్వుతూ రామారావును అనుసరించింది.

వారిద్దరూ నవ్వుతూ చెళ్ళాంటే తోటలోని గులాబి విగ్గుపడి బుచించుకుపోయింది.

"కమలా!— కమలా! అయ్యో! డాక్టర్ కమలాదేవిగారూ! "హుషారుగా బాటు టకటక లాడించు కుంటూ వచ్చి పైకి పోక్కుపు వంకెకు తగిలించి యిటు అటూ చూసాడు రామారావు కమలాదేవి కోసం.

"ఏయ్ ఎక్కడోయ్! అభ్భ! ఎప్పుడు పడో ఒకటి చేస్తూనే ఉంటావుకదా! యివాళ ఛలే మంచి రోజు కమలా! మేడ్ ఆపరేషన్! గ్రాండ్ సక్సెస్! ఎంత హుషారుగా గదిలోకి అడుగు పెట్టాడో అంత హుషారు చిక్కుగా చప్పబడి పోయింది కమల మెడ్ మీద దిండులో తలదూర్చుకొని నిశ్శబ్దంగా ఏడుస్తోంది. అప్పుడప్పుడూ వెక్కిళ్ళు వస్తూ ఆమెవేదనను బహిర్గతం చేస్తున్నాయ్!

రామారావు ప్రక్కన కూర్చున్నాడు కమలాదేవి ముఖాన్ని పైకెత్తి! ఏమిటి యివాళ ఏమయింది? యిల్లాగున్నావ్? ఎదురు కూడా ఎందుకు? చెప్పు కమలా? సంతోషంగా ఉండాల్సింది పోయి ఛ! ఒట్టో బాగాలేదా ? అనురాగాతిరేకంతో కమలా దేవి చెక్కిళ్ళమీద కన్నీటిని తుడిచాడు.

"ఏమిటి! ఏం మా డ్లాడ పూ! చూశావా! ఆపరేషన్ మధ్యలో అలా పడుగెత్తు కొచ్చేసా ఏమిటి ? మొదలే చెప్పాగుగా విశ్రాంతి తీసుకోమని! యివాళ చాలా సంతోషంగా ఉంది! కష్టపడ్డా ఫలితం దొరికింది. పాపం! ఆయన యిక బ్రతికి బయట పడ్డట్టే! ఫరవాలేదు! ఈ వూరు కాదు ట ఏదో పని మీద వచ్చాడట! కారులో వెళ్తూంటే ఈ యాక్సిడెంట్ అయిందిట. అదృష్టవంతుడు! బ్రతికాడు. కారుమాత్రం నుగ్గు నుగ్గయిపోయిందిట.

చెప్పుకుపోతున్న రామారావు వదనంలోకి నిర్నిమేషంగా చూస్తూ ఉండిపోయింది కమల.

"కమలా! చెప్పవా! అసలుసంగతేమిటో?"

ఏమిటో! ఈయన అవధులేని అనురాగం తమ బాధపడ్డే భరించలేకుగదా! నిజంగా అమృతమూర్తి! అంతరాంతరాళాల్లో అనుకొన్నది కమలాదేవి

"చెప్తానాని లేవండి టీ తీసికొందాం! వెళ్ళి డ్రెస్ మార్చుకొనిరండి!" అన్నది కళ్ళు తుడుచుకొంటూ.

"యిప్పుడు చెప్పాలి! అలా తప్పించుకోవడం కుదరదు నాదగ్గర!"

"నిజంగా చెబుతానా! వెళ్ళిరండి యిలాచేసే కుదరదు. జాగ్రత్తగా చెప్పాలి యిటువంటి విషయాల్ని"

"ప్రతిదీ యిలా నస్పెన్సులో పెడతావ్ కమలా! రెండు ముక్కలు చెప్పేయటానికి నన్ను టాయ్ లెట్ అవమన్నావ్! టీ త్రాగమన్నావ్! "సాపర్ లో ని 'టీ'ని సిప్ చేస్తూ ఎదురుగా సోఫాలో కూర్చున్న కమల నుద్దేశించి అన్నాడు రామారావు

"అలా తోటలోకి వెళ్లాం రండి! పోయిగా ఉంటుంది యివాళ నా మనసేం బాగాలేదు. ఎన్నడో జరిగి మరుగున పడిపోయిన ఒక గాధ జ్ఞాపకానికి వచ్చింది. ఆ కథాంవిషయంలోని విషాదమే నామనోస్థితికి మూలం ఎందుకో హఠాత్తుగా యీ రోజు జ్ఞాపకాని కొచ్చింది. అలా తోటలో కూర్చొని తీరిగ్గా చెప్తా . నిశ్శబ్దంగా నిర్మలంగా వినండి!" కమలాదేవి బయటకు నడిచింది.

రామారావుకు ఏమీ అర్థంకాలేదు. ఎంతోమంది రోగుల జబ్బుల్ని డయాగనైజ్ చేయగలిగాడు కానీ.... కానీ తన కమలారాణి మనః ప్రవృత్తి నిశ్శబ్దరూపాన్ని డయాగనైజ్ చెయ్య లేకుండా ఉన్నాడు తను నిశ్శబ్దంగా భారంగా అడుగులేస్తూ తోటలోనికి దారితీసే కమలాదేవిని వెంబడి చడం తప్ప ఏమీ చేయలేకపోయాడు. రామారావు.

'ఊఁ-కానీ"— జాజిమల్లి ప్రక్కన వచ్చికలో కమలాదేవి వడిలో ఒరుగుతూ అన్నాడు రామారావు

"ఇకవిన డి! మధ్యలో సంజేహాలు అవిఅని నివేదించకండి — తెలిసిం చాడాక్టరుగారూ! ఆమెవదనం అంతట్లో వేయివేల జాజిమల్లెల శోభతో కళగేర్చిన్నది. తిరిగి ముఖం గంభీరం అయింది. ఆమె వదనం ఇదో అవ్యక్తమైన ఊహాతీతమైన ఆలోచనల వలయంలో చిక్కుకుపోయింది.

"నా చిన్నప్పటిమాట-మాకు బాగా తెలిసిన కుటుంబం ఉండేదండీ! గంభీరంగా మొదలెట్టింది కమల.

"తండ్రి భూతురూనూ- అమ్మాయి తల్లి చిన్నప్పుడే పోయిందిట తల్లి లేని పిల్లగానటంతో పాపం ఆయనే అమ్మాయిని అమితమైన గారాబంతో పెంచాడు. ఆ రోజుల్లో ఆ అమ్మాయి పోర్తుపారం కూడా చదువుకొంటూ ఉండేదని గుర్తు! ఆడపిల్ల ఎదుగు

కమలాకాంత్ శర్మ

మాన్నకొద్దీ భారమేకదా! సంబంధాలొచ్చినై! వీళ్ళు చాలా బీదవాళ్ళు కట్నాలు గుప్పించి వరుడిని కొనుక్కోలేరు, పారింటిప్రక్కనే వాళ్ళకు బాగా పరిచయమున్న ఎక్కడో దూరపు బంధు రికం కూడా ఉన్న కుటుంబం కూడా ఉండేది. ఎలాగో వారి సంబంధం కాయమైంది తర్వాత వివాహం జరిగిపోయింది! తీర్థంగా నిట్టూర్చింది కమలాదేవి ఎదుట వెన్నెట్లో తెల్లగా తెల్లబోయే అవంతంలోకి చూస్తూ.

రామారావు ఆమె ముఖంలోకి చూస్తూ తదేకంగా చిటుపాన్నారు. ఆమె చెప్పే బాధల గాథను

"ఫలానాగో అలా వివాహమయి కాయపరిజారుగానీ-ఆ వివాహం ఖరారుగాకడానికి వెనుక ఎంత కథనడిందో ముఖ్యం. పిల్లాడికి కూడా తల్లీ దండ్రి లేరు. ఒక్క అన్నయ్య మాత్రం ఉండేవాడు, చిన్నప్పటి నుండీ అయన పెంపకంలోనే పైకి వచ్చాడు ఆ అబ్బాయి. మొదటి పెళ్ళి చూపుల తర్వాతే వాళ్ళ పెళ్ళి వద్దు అని ఖచ్చితంగా చెప్పేసాడట. కానీ ఆ అన్నగారికి మాత్రం ఈ సంబంధం మీద ఎక్కువ యిష్టం, ఉండడం చేత చిన్నవాడు అట్లాగే అంటాడులే! చిన్నప్పటి మండి పెంచాను కదా! అంత నాకు స్వతంత్రం అధికారం. లేదా ఏమిటి? అలాగే వప్పుకొంటాడులే! అని ఆ పిల్లాడి మీద అమితమైన భరోసాతో అంతా భాయంచేసి మూహూర్తం పెట్టించాడు ఆ సంబంధం మీదే, ఆయనకు ఎక్కువ చూపు ఉండడం ఆ రెండుకుటుంబాలకు మొదటి నుండి వచ్చే పాన్సి హిత్యం స్నేహమే కారణాలను కొంటాను అంతకన్నా మరేమీలేదు.

అంతా జరిగి పోయింది! కే చెప్పలేదా? మాతమ్ముడు ఒప్పుకొంటాడు, అని తృప్తిగా గాలి పీల్చాడు. ఆ పిచ్చి మనిషి.

కానీ ఆ పిల్లాడు మాత్రం పైకి అన్నగారికి భయపడి మెదల కుండా ఊరుకొన్నాడే కాని లోలోపల తను కాదన్నది జరిగిందని తెగ ఉడికి పోతున్నాడు

కొందరి మనస్తత్వాలు అలాగే ఉంటాయి. అంతరాంతరాళాల్లో స్వతంత్రమైన అభిప్రాయాలు, ఆశయాలు ఉన్నా పెద్దవాళ్ళయెడ గౌరవంమూలంగానైతేనేమిటి లేక భయం వల్ల నైతే నెమిటి ? ధైర్యంతో మనసులోని మాటను వీడుకు తిరిగి చెప్పలేరు అలాంటి వారు చివరికి ఎంతకు తెగిస్తారో వారి ఆలోచనలు ఎంత వరకు వెళ్తాయో కూడా చెప్పడం కష్టం కాలమే తెలియవస్తుంది.

ముందు ముందు ఆ వివాహపు పర్యవసానంఎలావుంటుందోఎవ్వరూ ఊహించలేక పోయారు. తర్వాత కాలమే చక్కటి గుణ పాఠం చెప్పింది. ఉభయులకి.

తర్వాత శోభనం ఏర్పాటు చేశారు. ఆ రాత్రి పెళ్ళికొడుకు వధూరి అయ్యాడు. అంతా హడావుడిమన్నారు. ఆవాడుగాని తెలిసి రాలేదు ఆ పిచ్చి అన్నగారికి! తన తమ్ముడికి తన మీద ఎంత వరకు గౌరవం ఉన్నదీని— ఆ అమ్మాయి బాధ పరే సరి! లోలోపల కుమిలి పోయింది.

కొన్నాళ్ళకు అబ్బాయి తిరిగి వచ్చాడు. అన్నగారు ఎలా చెప్పి చూశారు కానీ లాభం లేకపోయింది. నయానా భయానా లొంగలేదు అడమైన తిట్టూ తిట్టాడు నానారభసా జరి

(మిగతా 8వ పేజీలో)

(8వ పేజీ తరువాయి)

టినీ సమన్వయం చేసుకొని ఎవరిమనస్సూ నొప్పించకుండా మెలిగే కండక్టర్లు చాలా తక్కువ.

బస్సువచ్చి చిక్కడపల్లి స్టాపులో ఆగగానే అలవాటు ప్రకారం మొగవాళ్లంతా బస్సును కమ్మేశారు. మధు ఎంక్వైరీస్సుకు అడ్డంగా నిలబడి "ప్లీజ్!.... ముందు ఆడవాళ్ళను ఎక్కనివ్వండి" అన్నాడు. విరాధి వీరుల్లా బస్సును కమ్మేసిన కొందరికి మధు మాటలు మర్యాదా భంగంగా తోచాయి. "ఒక చెంప ప్రైం అయిచస్తూంటే ఆడేమిటి-మొగేమిటి" అని ఎక్కుతున్న ఓ సిల్కు బుష్ కోటులోంచి వినిపించింది. కాని మధు చేతులు అడ్డంగా ఉండటంవల్ల పుట్ బోర్డు మీదనే ఆగిపోయాడాయన "ఎక్స్యూజ్మీ బ్రదర్ ... ముందు ఆడవాళ్ళను ఎక్కనివ్వండి" అంటూ "రండమ్మా-ఎక్కండి" అన్నాడు మధు, ఆడవాళ్ళ వంక చూస్తూ. అన్నదే తడవుగా నలుగురైదుగురు ఆడవాళ్ళు ఓ ప్రక్కనుంచి బస్సులోకి ఎక్కుతుంటే, ముందు వరుసలో ఉన్న మొగవాళ్ళు, వాళ్ళను రానుకునేట్టుగా జరిగారు మధు వాళ్ళవంక మిరిమిరి చూశాడే కాని ఏమీ అనలేక పోయాడు ఆడవాళ్లు ఎక్కగానే ఆతను ప్రక్కకు తప్పుకోబోయేటికి మొగవాళ్ళు ఒకరినొకరు తోసుకుంటూ బస్సులో ఎక్కుతుండగా మధు బెల్ నొక్కాడు-పుట్ బోర్డు మీద నిలబడిన వాళ్ళను లోపలికి రమ్మని హెచ్చరిస్తూ, ఒక్క కుదుపుతో బస్సును ముందుకు పోనిచ్చాడు అబ్రహాం.

"టికెట్ ప్లీజ్!" అంటూ మధు ఒక్కొక్కరి దగ్గిర డబ్బులు తీసుకొని టిక్కెట్లు యిస్తున్నాడు.

ఆడవాళ్ళకన్న ముందుగా బస్సుఎక్కబోయిన సిల్కు బుష్ కోటు యువకుడు పదిరూపాయల నోటు తీసిచ్చి 'కోతి పన్ టికెట్' అన్నాడు.

"చిల్లర లేదు సార్.... అడా వుంటే ఇవ్వండి" అన్నాడు మధు.

"ఉంటే యివ్వనూ...."

"అయితే టికెట్ మీద బాకీస్తాను-దిపోకు వెళ్లి తెచ్చుకోవాల్సి ఉంటుంది"

"బాకీస్తావు.... పేరేం నీ వౌకర్నమకుకున్నా బాడిపోకు వచ్చి తీసుకోవాలిగా! గుడ్లెర్రచేస్తూ అన్నాడా వ్యక్తి.

"అయితే చెక్స్ స్టాప్ దిగిపొండి" అంటూ మధు వాకాయణగూడా స్టాపు రాగానే బెల్ నొక్కి 'దిగండి' అన్నాడు.

"నేను దిగను-నీవు పదిరూపాయలకు చిల్లర ఇవ్వాల్సిందే. మధ్యలో దించేస్తే ఎట్లా— ఓ చెంప ఆఫీసుకు టైం అవుతూంటే" అన్నాడా వ్యక్తి.

"మిస్టర్— నా దగ్గర చిల్లర లేదు; కావాలంటే చూడండి.... మీరు ఎక్కేటప్పుడే నా దగ్గిర ఉన్నదా అని అడగాల్సింది.... మీరు బస్సులో ప్రయాణం చేయాలంటే, అడా వుంటే యివ్వండి— లేదా టికెట్ మీద బాకీనివ్వడానికి ఒప్పుకోండి" అన్నాడు మధు.

"మిస్టర్ మూర్తీ—ఎందుకోయ్ అనవసరపు ఘర్షణ.... ఇదుగో కండక్టర్ అణా— ఆయనకు టిక్కెట్ యియ్యి" అన్నాడు ఓ సీటులో కూర్చున్న వ్యక్తి.

"నో, నో మిస్టర్ శర్మా!.... నీవు యివ్వద్దు.... ఈ కండక్టర్ వ్యవహారమేమిటో తేల్చేసెయ్యాలి యివ్వాళ" అన్నాడు బుష్ కోటు మూర్తి.

"మిస్టర్—మీరు మర్యాదగా ముందు బస్సులోంచి దిగండి" అన్నాడు మధు.

"ఏమిటోయ్ నువ్వు చేసేది— దిగకపోతే" మొండిగా అన్నాడు మూర్తి.

"మీరు ఆలస్యపరగా నోరు పారేసుకుంటున్నారు.... నా టైం వేస్టు చేయడమేకాక, పాసింజర్లకు కండక్టరికి మీరులేట్ చేస్తున్నారు.... ప్లీజ్— దిగండి అన్నాడు మధు.

బస్సులో వాళ్ళకు ఈ ఘర్షణకొంత వేడుకగానే వున్నా తమకు టైం అయిపోతున్నదని పణగుతూ మూర్తిని 'దిగి పొమ్మ'ని కొందరూ, పోనీ రానీయ రాదుటయ్యా కండక్టర్' అని కొందరూ అంటున్నారు.

ఆడవాళ్ళు కూర్చున్న వైపునుంచి "మిస్టర్ కండక్టర్" అని వినిపించేటప్పటికి మధు అటువైపు చూశాడు. ఒక యువతి "నా దగ్గర చేంజి ఉంది తీసుకోండి—ఎటుకెసి తెలియని వాళ్ళతో వాదనెందుకు" అంది. వేనటి జాగ్ లోంచి పదిరూపాయిలకు చిల్లర నోటు తీసియిస్తూ బస్సులో అందరూ నవ్వారు ఆమె మాటలకు, బుష్ కోటు వలుగురిలో యిరుక్కుపోయి నలబడింది. ఏమి చేయలేని స్థితిలో ఆమెవంక గుర్రుగాచూస్తూ కండక్టర్ చేతికి పది రూపాయల నోటు యిచ్చాడు. మధు ఆమెదగ్గరనోట్లు తీసుకొని పదిరూపాయలనోటు యిచ్చి 'థ్యాంక్సు' అంటూ బెల్ నొక్కాడు.

బస్సు కోఠీ వచ్చి ఆగింది చాలా మంది దిగిపోయారు. ఎక్కిన వాళ్ళతో బస్సు మళ్ళీ ముందుకు సాగింది. మరో పది నిమిషాల్లో ఆఫత్ గంజి దగ్గర ఆగింది బస్సు. బస్సు పూర్తిగా ఖాళీ అయింది మధు సిగరెట్ ముట్టించి టికెట్ నంబర్లు నోట్ చేసుకుంటున్నాడు, అబ్రహాం స్టీరింగు దగ్గరినుంచి దిగి ప్రక్కనే ఫుట్ పాత్ మీద ఉన్న పాన్ దుకాణం దగ్గర నిలబడ్డాడు మధు నంబర్లు నోట్ చేయడం అయి తలెత్తేప్పటికి ఆడవాళ్ళు కూర్చునే సీటు క్రింద ఏదో కాగితాల మడత కనిపించింది: వెళ్ళి తీసి చూశాడు, "కథానిక, పన్నీటిఇల్లు-రచన-మాధవి" అన్న అక్షరాలు గుండ్రంగా కొట్టొచ్చినట్టు కనిపించాయి "ఎంత బాగుంది పేరు— జారిపోయి వుంటాయి.....ఎట్లా యిది ఆమె కందడం...." అనుకుంటూ చివరి పేజీ చూశాడు— ఆ పేజీ చివర ఆమె అడ్రసు ఉంటుందేమోనని. అదికనిపించకపోయే టప్పటికి మధు ఆ కాగితాలు వంట్లాం జేబులో పెట్టుకున్నాడు, క్రిందకు దిగి, కాస్త దూరంలో కూర్చున్న ఇన్ స్పెక్టర్ దగ్గరకు వెళ్ళి ఎస్. ఆర్. చూపెట్టి ఆయనచేత సంతకం చేయించుకున్నాడు

"ఇంకో ఫైవ్ మినిట్స్ టైం ఉంది మధూ!" అన్నాడు ఇన్ స్పెక్టర్.

మధ్యాహ్నం ఒంటిగంట కల్లా మధు బస్సు వచ్చి సిటీ డిపోలో ఆగింది క్యాషు. టికెట్ పంచింగ్ మెషిను అప్పగించి బస్సూ చేరే "నేనూ వస్తున్నాఉండు మిస్టర్ మధూ!" అన్నాడు అబ్రహాం. మధు ఇవతలకు వచ్చి నిలబడ్డాడు అబ్రహాం మరో డ్రైవర్ తో ఏదో గుసగుసలాడి మధు దగ్గరికి వచ్చి 'పద' అన్నాడు ఇద్దరూ డిపో నుంచి కొంత దూరం నడిచి వచ్చారు

మిస్టర్ మధూ— సాయంత్రం ఏ డేగేగా, మా ఇంటికి టీకి రారాదూ!" అన్నాడు అబ్రహాం.

"ఇవ్వాళ్ల వీలుకాదు.... ఇంకోసారి ఎప్పుడైనా వస్తాలే!" అన్నాడు మధు

"సరే మా ఇంట్లో టీ పుచ్చుకో కూడదా?"

"నాకా పట్టింపులే లేవు.... ఇవ్వాళ్ల తీరుబడి కాదు, అంతగా అయితే రేపు వస్తాలే."

"సరే—నీ యిష్టం!"

ఇద్దరూ అప్పటికే గంజి వచ్చారు. "నీవు బస్లో వెడతావుగా.... కనీసం వెళ్లకా" నంటూ మధు ముందుకు నడిచాడు....

2

సికింద్రాబాద్ మధ్య తరగతివారే కాక లక్షాధికారులైన సంపన్నులూ ఉన్నారు రెండతస్థుల భవనాలు మామూలే; మూడంతస్థుల భవనాలు అంతకుమించి నవి కూడా నగిషీ శిల్పాలతో, రంగులతో ముచ్చటగా ఉన్నాయి అధునాతన స్థాపత్య కళను చిందించే భవనాలుకూడా కొత్తగా వెలుస్తూన్నాయి. ఒక కులం కాదు, ఒక జాతికాదు ఒక భాషకాదు; ఒక వృత్తికాదు ఈ నాడు నగరాలూ నగరాల్లోని పేటలూ అన్నీ కాస్మోపాలిటన్ సంస్కృతికే ప్రతిబింబిస్తాయి బాహ్యంగా ఉన్న ఈ కాస్మోపాలిటనిజం అంతశ్శాల్లో లేకపోతేనే జాతీయైక్యతా సాధనకు పైకా దండయాత్ర మనకు అలంబనం కావలసి వచ్చింది. పైకి బలుపుగా కనిపించే యీ లోపలి వాపు ఈనాటి జాగరికతకు "జీవనాడి" అనిపిస్తున్నది.

మధు కాపురం ఉంటున్నది ఒక ప్రసిద్ధ వ్యాపారస్థుని మూడంతస్థుల భవనంలో. క్రింద అంతా కిరాయులకు ఉన్నవారే రెండవ అంతస్థులో యామాని కుటుంబాలే పోతాయి మరో రెండు కుటుంబాల వారు అద్దెకున్నారు. మూడవ అంతస్థులో కూడా అంతా అద్దెకున్నవాళ్లే. వీ భాగానికి కాకాభాగం ప్రత్యేక సదుపాయాలతో కట్టించాడు మకోహార్ లాల్. ఆ మూడు అంతస్తులలో తెలుగువారు, పంజాబీలు, గుజరాతులు, తమిళులు, మార్వాడీలు— ఉన్నారు. ఎవరి బ్రతుకులు వారివి. ఒకరి ప్రమేయం ఉండదు ఎవరి పనులు వారివి ఒకరింట్లో ఇంగువ వాళింపు, ఇంకొకళ్ళ ఇంట చేపల ఇగురు కూర. మరో ఇంట్లో కోడి కూర్మా, ఇంకొక భాగంలో గొంగూర పులుసూ— రకరాల ఘుమాయింపులతో ఆ ఇంటిగాలి కూడా కాస్మోపాలిటనై పోయింది. ఎప్పుడైనా వని మనుషులవల్ల, పిల్లల వచ్చే చిన్న చిన్న జగడాలవల్లనే ఆ ఇంట్లో ఒక భాగంలోవారు మరో భాగం వారితో మాట్లాడు కుంటారు. ఏదో ఒకటి రెండు కుటుంబాలు తప్ప అంతగుంభనగా ఉంటారు. ఏదైనా వాస్తవి వెలికి కనిపించినా, అది తెలివిగా తప్పించుకుంటారు.

మధు గేటు ముందుకు వచ్చేటప్పటికి రెండవ అంతస్తులోంచి అంచాలకులుకుల వయ్యారపువువ్వుల చూపులు అతనిమీద తుషారధారగాపడ్డాయి. మధు గేటు దాటుతూ ఆమెవంక చూసేప్పటికి అమె పెదవులు తాంబూలపు చెరుపులోంచి కలిసిన స్మితం విరిసింది. ఇంతలో మధు తల్లి వరండాలోకి వచ్చింది. ఆ యువతి చటుక్కున లోపలకు వెళ్ళి కిటికీ దగ్గర నిలబడింది. మధులో లోపలే నవ్వుకొని చర చర మెట్లెక్కి పైకివచ్చి తన భాగంలోకి పోబోతుంటే ఆ యువతి గాజులు మెల్లగా పిలిచాయి. కిటికీలోంచి కళ్ళు నవ్వాయి. వీణ మీటినట్లు 'నమస్తే' అని కళ్ళతో, పెదవులతో నవ్వుతూ ఆమె నమస్కారాన్ని అభినయించి మళ్ళీ గాజుల పలకరింపుతో చూసింది. మధు ఆకిటికీని దాటేసి తన భాగంలోకి వెళ్ళిపోయాడు.

మధు భోజనం చేసి, సిగరెట్ ముట్టించి మంచంమీద నడుంవాల్చేప్పటికి బస్సులో దొరికిన కథ కాగితాలు జ్ఞాపకం వచ్చాయి. లేచి వంట్లాం జేబులోంచి ఆ కాగితాలు తీసుకొచ్చి పడుకొని చదవడం ప్రారంభించాడు. మూడు పేజీలు అయ్యేప్పటికి అతని కళ్ళు మూతలుపడ్డాయి చేతిలోని కాగితాలు గుండెల్ని కౌగలించుకున్నాయి. ఎడమ చేతిలోని సిగరెట్ ముక్క క్రింద విశ్రమించింది

ప్రక్క భాగంలోని రేడియోలోంచి సిలోన్ రికార్డుల తోరువల్ల మధుకు మెలకువ వచ్చి లేచికూర్చున్నాడు టేబిలుమీద బిగ్ బెన్ చిన్న ముల్లు నాలుగు మీదకు పెద్దముల్లు రెండు మీదకు వచ్చేశాయి. మధు సిగరెట్ ముట్టించి మళ్ళీ కథ కాగితాలు తీశాడు కథ చదవడం పూర్తి అయ్యేప్పటికి తల్లి కాఫీ గ్లాసు తెచ్చి టేబిలుమీద పెట్టింది

"కథ చాలా ఇన్ టరెస్టింగ్ గా ఉంది....కాని ఎవరీ మాధవి .... "అని ఆలోచించాడు చాలా రోజుల క్రిందట ఏదో వారపత్రికలో ఆమెవే ఒకటి రెండు కథలు చదివినట్టు జ్ఞాపకం వచ్చింది "పాపం. ఇంత చక్కటి కథ పారేసుకుంది....దీని కాపీ యింకోటి దగ్గర ఉందో లేదో!.... ఇది చిత్తుపతిలాగుంది. ఎట్లా ఈ కథ ఆమెకు అందజేయడం" అని ఆలోచిస్తున్నాడు. ఇంతలో గోపి పుస్తకాలతో గదిలోకి వచ్చాడు. వస్తూనే పుస్తకాలు టేబులు మీద పెడుతూ "ఏం బావా! ఏమిటో దీర్ఘంగా ఆలోచిస్తూన్నావ్" అని ప్రశ్నించాడు మధు ముఖంలోకి చూసి.

"ఏం లేదు ...."

"నీవు చెప్పకపోయినా, నీవాలకమే చెప్తున్నది బావా! .... రహస్యమైతే దాచుకో"అంటూ గోపి తలవేసుకుంటూ తువ్వాలు బుజంమీద వేసుకొని బాత్ రూం వైపుకు వెడుతూ అత్తయ్య— కాఫీ' అన్నాడు

"ఏమో మరి కథలు అమ్మవేసిన తిక వాళ్ళకు వ్రాస్తే అడ్రసు తెలియజేస్తారేమో" అనుకున్నాడు మధు.

"ఇవ్వాళ బస్సులో ఎక్కిన వాళ్ళలో ఈ మాధవి ఎవరైనా ఉంటారో?... ఒక రెండు జడలమ్మాయి ఎర్రగా బక్కపల్చగా, పొడుగ్గా ఉంది ఆమె కాదు కదా మాధవి... ఉహుం... అయి ఉండదు ఇంకొకామె చామనఛాయలో కొద్దుగా, పొట్టిగా ఉంది—ఉహుం....ఆమెకూడా మాధవి అయి ఉండదు ఇకపోతే తనకు పది రూపాయలనోటుకు విడిచోట్లు ఇచ్చినావిడ అయి ఉంటుందా మాధవి ... తన ఊహ కరెక్టే అయితే మాత్రం ఆమెను మీరేహా మాధవి అని ఎలా అడుగుతాడు — మర్యాదగా ఉంటుందా?...మాధవి .... అందంగా, పవిత్రంగా, మధురంగా, ఉదాత్తంగా.... ఉండాలి .... మామూలు చిలిపి కాలేజీ అమ్మాయి అయి ఉండదు .... మాధవి" అని ఆలోచిస్తున్నాడు మధు

టవల్ తో ముఖం తుడుచుకుంటూ గోపి మళ్ళీ గదిలోకి వచ్చాడు. మధు ఇంకా ఏదో ఆలోచిస్తూ ఉండటంచూసి—

"బావగారీ మనస్సులోన
బల్ వన్నెల చిన్నెల చిన్నదీ
కమ్మని తియ్యని తలపుల నెన్నో
ఝుమ్మని రేపినట్లున్నదీ!

అని చప్పట్లు కొడుతూ మధు మంచంచుట్టూ తిరుగుతున్నాడు. అతని దృష్టి మంచంమీద పున్న కథ కాగితాల మీదపడి తీసిచూశాడు. "ఓహో — ఇదా సంగతి .... మధు మాధవియం కాన్యం అల్లుతున్నావా బావా! ఒహో హో!" చేతులు తిప్పుతూ అన్నాడు గోపి!

"ఏమిటోయ్ నీ వాగుడు." చిరుకోపంతో అంటూ మధు గోపి చేతిలోని కాగితాలు లాక్కోడానికి ప్రయత్నిస్తుంటే గోపి అది అందనీయకుండా—

"పేరూ—పేరూ కలిసిందీ
ప్రేమకు బాందీ దొరికిందీ
(కథ కాగితాలు చూపుతూ)
పన్నీటి జల్లూ చిమ్మింది బావా..

ఒంటికి చెమ్మట క్రమ్మింది" అని పాడుతూ కథ కాగితాలు మధు తేకుల్లోకి విసిరి మళ్ళీ అతని చుట్టూచప్పట్లు కొడుతూ తిరుగుతూ—

"బావగారీ మనస్సులోన
బల్ వన్నెల చిన్నెల చిన్నదీ
కమ్మని తియ్యని తలపుల నెన్నో
ఝుమ్మని రేపినట్లున్నదీ...." అని అందుకున్నాడు.

కాఫీ గ్లాసుతో అక్కడికి వచ్చిన మధు తల్లి జానకమ్మ. అప్పుడే పుస్తకాలు చేతో పట్టుకొని వస్తున్న మధు చెల్లెలు సరోజ గోపీ గంతులులకు బకపక నవ్వారు

"ఆ చిందులూ పాటలూ ఏమిటి గోపీ, చిన్న పిల్లాడిలా!" అంది జానకమ్మ

"సంతోషం అత్తయ్యా — సంతోషం బావప్రేమలో పడ్డాడనీ — అన్నాడు గోపీ.

"నీ ముఖమేంకదూ!" అన్నాడు మధు.

"పడితే నీవేపడాలి గోపీ కాళ్ళు విరిగేట్టు....మా అన్నయ్య అలాపడే వాడు కాదు" అంది సరోజ.

"నాకేం కర్మం కాలిందీ!....నా ప్రేమదేవత ఏవాడో కురుబింటేనింది" తమాషాగా సరోజవంక చూస్తూ అన్నాడు గోపి కాఫీ సిప్ చేస్తూ. సరోజ మూతి వంకరతిప్పి నాలుకతో వెక్కిరించింది.

"ఇంతకూ అసలు సంగతేమిటి?"అంది జానకమ్మ మధువంక, గోపి వంకా చూస్తూ.

"ఏముంద త్తయ్యా!....బావ మాధవి అనే ఓ అందాల భరిణను ప్రేమించేశాడు',

"నీ సరాగాలు, పరాచికాలు అత్తయ్యతో కూడా నా?" అన్నాడు మధు.

"చూడు అత్తయ్యా. నా మాట అబద్ధమేమో... ఇదుగో సాక్ష్యం"అంటూ గోపి మధు టేబిలుమీద పడవేసిన కథ కాగితాలు తీసిచూపిస్తూ "బావా ఆ మాధవి ప్రేమలో పడిఉండకపోతే ఈ కథ కాగితాలు ఈయన కెలావచ్చాయో చెప్పు అత్తయ్యా!" అంటూఆ కాగితాలు జానకమ్మ చేతికి ఇచ్చాడు.

"ఓరి నీదికెక్కెన్ బంగారంకానూ.... డిటెక్టివ్ నవలలు చదివి చదివి నీకెలివితేటలు ఇంత పొదరసమై పోతున్నాయే? ....అసలేం జరిగిందంటే అమ్మా!...."అని మధు తనకా కథ కాగితాలు దొరికిన విధానం చెప్పాడు

"ఓస్—ఈ మాత్రానికేనా గోపీ. మాఅన్నయ్యను అల్లరి పెట్టేస్తున్నావ్!" అంది సరోజ.

"ఇదంతా నిజమని నేను నమ్మలేదు బావా" పరాజయానికి ఒప్పుకోలేని గడుసరిలా అన్నాడు గోపి.

సరోజ జానకమ్మ గదిలోంచి వెళ్ళిపోయారు

"నువ్వు నమ్మితేనేం నమ్మకపోతేనేం" అంటూ మధు టవల్ బుజాన వేసుకొని వెళ్ళాడు

మధుమాదనం తండ్రి కుటుంబరావుగారు సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులుగా పేరుగాంచిన కీర్తిశేషులయ్యారు. అయితే ఆయన ఆంగ్లభాషా పట్టభద్రుడు కాకపోవడం వల్ల అయన పరిశోధనలతో ప్రతి విశ్వవిద్యాలయమూ ప్రయోజనం పొందినప్పటికి ఏదీ డాక్టరేట్ ఇవ్వలేదు కనీసం అధ్యాపకుడిగా నియమించడానికైనా విశ్వవిద్యాలయాల నిబంధనలు అనుమతించలేదు కష్టమొకరిది-ఫలితమొకరిదీ అన్నట్టు కుటుంబరావుగారు కృషిచేసి వ్రాసిన పరిశోధక వ్యాసాలను ఆధారంగా చేసుకొని ఆయననుఉత్సాహపరిచి ఆయన కపడి పేరిచేసుకున్న పరిశోధనా విశేషాలను ఒడుపుగా తెలుసుకొని పట్టభద్రులైన వారు కొందరు థీసిస్‌లు వ్రాసి డాక్టరేట్లు పొందారు ఆయన తన పరిశోధనా పాండిత్యాన్నిఇంగ్లీషుచదువులు చదువుకున్న కీర్తి పిపాసువులకు అమ్ముకుంటూ కాలక్షేపం చేశారు కుటుంబరావుగారు ఈ పరిశోధనా కృషి వల్ల లాభపడింది

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్‌వారి "పునర్జన్మ" లో నాగేశ్వరరావు సూర్యకాంతం

చిత్రభూమి

చలన చిత్రకళాభ్యుదయ శక్తుల సమావేశం మాస్కో చలన చిత్రోత్సవం

చలనచిత్రోత్సవ కార్యక్రమ కరపత్రాన్ని చూడ్డంతోటే యీ వుత్సవంలో, రసవత్తరమైన కథావస్తువూ, వినూత్న చిత్రణశైలీ, చిత్రనిర్మాతల సృజనాత్మకశైలీ కానవచ్చే చిత్రాలు పాల్గొంటున్నట్టు బోధపడుతోంది. కొన్ని చిత్రాలు యుద్ధాన్నీ, శత్రువులను ప్రతిఘటించి పోరాడిన వీరుల గాథలనీ యితివృత్తంగా తీసుకున్నాయి అనడం విషయం.

చెకోస్లవాకియా నిర్మించిన.... కాబట్టి మనం తమించం' అనే చిత్రం యుద్ధంలో వికలాంగులైన ఒక వీరుని గాథను చిత్రిస్తుంది. అతడు అంగవైకల్యం పొందినప్పటికీ ఏ అదర్శాలకోసం ప్రజలు యుద్ధంచేశారో అలాంటి ప్రజలకోసం యుద్ధానంతరం వారి ఆదర్శ సిద్ధికై పాటుపడతాడు తనకీ తన ప్రియురాలికీ కష్టాలుపాలుచేసిన యుద్ధ ఖైదీకోసం వెదకి వెదకి చివరికి అతనిని పట్టుకుంటాడు

"పిల్లలు" అనే ఫిన్నిష్ చిత్రం ఒక బస్తీలో నివశించే యువకులు యుద్ధవల్ల కలిగే కష్టాలకు ఎలా గురి అయిందీ చూపుతుంది. ఆ బస్తీలో కాబ్బులుగానీ, యుదాలుగానీ ఎన్నడూ జరగలేదు. ఐనా అక్కడ యుద్ధం తెచ్చిపెట్టిన కలుషిత వాతావరణం వల్లనూ, ఎంతో అసహ్యకరంగా ప్రవర్తించిన హిట్లరైనికులూ ఆఫీసర్లూ అక్కడ నివశించడం వల్లనూ ఆ బస్తీలోని పిల్లలు వాస్తవికతలోని మంచిచెడులను సుస్పష్టంగా గ్రహిస్తారు.

చెకర్ ల్యాండ్స్ నిర్మించిన "దాడి" అనే చిత్రం యుద్ధఖైదీల విముక్తికై పోరాడిన ప్రతిఘటనోద్యమ వీరుల చరిత్రను చిత్రిస్తుంది

యుద్ధానంతర కాలాన్ని తమ తమ ధోరణిలో చిత్రించే చిత్రాలు బహుకొద్దిగా వచ్చాయి. "మృత్యువు లేదు" అనే బల్గేరియా చిత్రం శవన నిర్మాతల జీవితాన్ని చిత్రిస్తుంది. "రైల్లో కథలు" అనే హంగేరియన్ చిత్రం మెషీన్ భాగాలను కూర్చే బట్టు జీవితాన్ని వారి దైనందిన ఆనంద సౌభాగ్యాలనీ చిత్రిస్తుంది

చైతన్య, రసజ్ఞానైక కథావస్తువులనీ, కుటుంబ వ్యవహారాలనీ, ప్రజా సంబంధాంధత్వాలనీ యీ దిగువ చిత్రాలు చిత్రిస్తాయి: 'వివాహబంధాలు' (ఇండియా), 'మంచి కుటుంబం' (డెన్‌మార్క్). 'అభిమానులు' (ఫ్రాన్స్), 'నిరీక్షణ' (ఇరాన్).

ప్రఖ్యాత ఇటాలియన్ ఫిల్మ్ డైరెక్టరు ఫెడెరికో ఫెల్లినీ' (లాడాల్ నె ఫీటా 'చిత్రదర్శకుడు) '8 1/2' అనే తన కొత్త చిత్రంలో పాశ్చాత్య చిత్రకారుని విషాద జీవితాన్ని చిత్రిస్తాడు. ఆ చిత్రకారుడు తాను చిత్రించే చిత్రాలద్వారా కళాభిమానులకు ఏంచెప్పదలచుకుంటుంది అతని కేతెలియదు. అంతా అయోమయక "రాశిచక్రం" అనే మెక్సికన్ చిత్రం ఒంగృహంలో నివశించే వివిధ కుటుంబాల వ్యక్తిగతమైన సుఖదుఃఖాలని చిత్రిస్తుంది. చివరికి యీ చిత్రంలోని ఒక పాత్ర అసలీ ప్రపంచాన్ని దగ్ధం చేయాలనీ, దాని స్థానే ఒక ఉత్తమమైన సరికొత్త ప్రపంచాన్ని నిర్మించాలనీ ఎలుగుత్తి చాటుతుంది.

సాహస ప్రధాన చిత్రాలు కూడా యీ వుత్సవాని కొచ్చాయి. ఉదాహరణకి స్వీడెన్ నిర్మించిన "నిల్స్ అద్భుత సాహసకృత్యాలు" రెండవరకి సాహస నౌకా యాత్రాన్ని చిత్రించే "దిపైయింగ్ క్లిప్పర్" అనే పశ్చిమ జర్మనీ చిత్రం.

12 వ శతాబ్దంలో అరబ్బులు మత యుద్ధోన్మాదులతో జరిపిన పోరాటాన్ని చిత్రించే 'సలాడిన్' అనే ఇతిహాసిక చిత్రాన్ని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కు పంపింది.

కేన్స్ చలనచిత్రోత్సవంలో ప్రథమ బహుమతి పొందిన 'చిరుతపులి' (లుసినో వైస్కాంట్ నిర్మాణం). 'వెస్ట్ సైడ్ స్టోరీ' (యునైటెడ్ స్టేట్సు). హిరోషిమా భాగుండెల్లో బల్లెం' (జపాన్)' బెర్నిబాల్' (ఫ్రాన్స్) మొదలైన చిత్రాలు యీ వుత్సవానికి వచ్చాయి.

మాస్కో చలనచిత్రోత్సవంలో ఐక్యరాజ్య సమితి కూడా పాల్గొంటోంది. కొన్ని లాటిన్ అమెరికన్ దేశాల విద్య, ఆర్థిక సమస్యలను చిత్రించే ఒక చిన్న చిత్రాన్ని పంపింది.

ప్రపంచమంతటా మాస్కో చలన చిత్రోత్సవం యెడల మంచి ఉత్సాహం కానవచ్చింది. 'పేస్టివల్ స్పూర్తిక్' 'సత్రిక సంపాదకవర్గం వివిధ దేశాల ఫిలిం ప్రముఖులనుండి శుభాభినందనలను అందుకుంది మెరవాన్లాద, అన్నమన్నియాని. రాఫ్ వల్లోని, మన్సిమొ గిరొట్టి, లుసీనా విన్సిన్కు, కింబోవాక్, గిలాలొబ్రిగిడా, నిల్ బాబా పంపానిని, మొదలైన వారినుండి శుభాకాంక్షలూ, స్వయంగా సంతరించిన ఫోటోలూ

చిత్రనిర్మాతలు యీ మాస్కో చలన చిత్రోత్సవాన్ని ప్రపంచ చలన చిత్రకళాభ్యుదయ శక్తుల సమీక్షగా భావించి హర్షిస్తున్నారు.

చలనచిత్రోత్సవ కార్యక్రమ కరపత్రాన్ని చూడ్డంతోటే యీ వుత్సవంలో, రసవత్తరమైన కథావస్తువూ, వినూత్న చిత్రణశైలీ, చిత్రనిర్మాతల సృజనాత్మకశైలీ కానవచ్చే చిత్రాలు పాల్గొంటున్నట్టు బోధపడుతోంది. కొన్ని చిత్రాలు యుద్ధాన్నీ, శత్రువులను ప్రతిఘటించి పోరాడిన వీరుల గాథలనీ యితివృత్తంగా తీసుకున్నాయి అనడం విషయం.

యునైటెడ్ స్టేట్సు పంపిన "గ్రేట్ ఎస్కేప్" అనే చిత్రంకూడా నిర్బంధ శిబిరంను గురించిన చిత్రమే

చెకోస్లవాకియా నిర్మించిన.... కాబట్టి మనం తమించం' అనే చిత్రం యుద్ధంలో వికలాంగులైన ఒక వీరుని గాథను చిత్రిస్తుంది. అతడు అంగవైకల్యం పొందినప్పటికీ ఏ అదర్శాలకోసం ప్రజలు యుద్ధంచేశారో అలాంటి ప్రజలకోసం యుద్ధానంతరం వారి ఆదర్శ సిద్ధికై పాటుపడతాడు తనకీ తన ప్రియురాలికీ కష్టాలుపాలుచేసిన యుద్ధ ఖైదీకోసం వెదకి వెదకి చివరికి అతనిని పట్టుకుంటాడు

"పిల్లలు" అనే ఫిన్నిష్ చిత్రం ఒక బస్తీలో నివశించే యువకులు యుద్ధవల్ల కలిగే కష్టాలకు ఎలా గురి అయిందీ చూపుతుంది. ఆ బస్తీలో కాబ్బులుగానీ, యుదాలుగానీ ఎన్నడూ జరగలేదు. ఐనా అక్కడ యుద్ధం తెచ్చిపెట్టిన కలుషిత వాతావరణం వల్లనూ, ఎంతో అసహ్యకరంగా ప్రవర్తించిన హిట్లరైనికులూ ఆఫీసర్లూ అక్కడ నివశించడం వల్లనూ ఆ బస్తీలోని పిల్లలు వాస్తవికతలోని మంచిచెడులను సుస్పష్టంగా గ్రహిస్తారు.

చెకర్ ల్యాండ్స్ నిర్మించిన "దాడి" అనే చిత్రం యుద్ధఖైదీల విముక్తికై పోరాడిన ప్రతిఘటనోద్యమ వీరుల చరిత్రను చిత్రిస్తుంది

యుద్ధానంతర కాలాన్ని తమ తమ ధోరణిలో చిత్రించే చిత్రాలు బహుకొద్దిగా వచ్చాయి. "మృత్యువు లేదు" అనే బల్గేరియా చిత్రం శవన నిర్మాతల జీవితాన్ని చిత్రిస్తుంది. "రైల్లో కథలు" అనే హంగేరియన్ చిత్రం మెషీన్ భాగాలను కూర్చే బట్టు జీవితాన్ని వారి దైనందిన ఆనంద సౌభాగ్యాలనీ చిత్రిస్తుంది

చైతన్య, రసజ్ఞానైక కథావస్తువులనీ, కుటుంబ వ్యవహారాలనీ, ప్రజా సంబంధాంధత్వాలనీ యీ దిగువ చిత్రాలు చిత్రిస్తాయి: 'వివాహబంధాలు' (ఇండియా), 'మంచి కుటుంబం' (డెన్‌మార్క్). 'అభిమానులు' (ఫ్రాన్స్), 'నిరీక్షణ' (ఇరాన్).

ప్రఖ్యాత ఇటాలియన్ ఫిల్మ్ డైరెక్టరు ఫెడెరికో ఫెల్లినీ' (లాడాల్ నె ఫీటా 'చిత్రదర్శకుడు) '8 1/2' అనే తన కొత్త చిత్రంలో పాశ్చాత్య చిత్రకారుని విషాద జీవితాన్ని చిత్రిస్తాడు. ఆ చిత్రకారుడు తాను చిత్రించే చిత్రాలద్వారా కళాభిమానులకు ఏంచెప్పదలచుకుంటుంది అతని కేతెలియదు. అంతా అయోమయక "రాశిచక్రం" అనే మెక్సికన్ చిత్రం ఒంగృహంలో నివశించే వివిధ కుటుంబాల వ్యక్తిగతమైన సుఖదుఃఖాలని చిత్రిస్తుంది. చివరికి యీ చిత్రంలోని ఒక పాత్ర అసలీ ప్రపంచాన్ని దగ్ధం చేయాలనీ, దాని స్థానే ఒక ఉత్తమమైన సరికొత్త ప్రపంచాన్ని నిర్మించాలనీ ఎలుగుత్తి చాటుతుంది.

సాహస ప్రధాన చిత్రాలు కూడా యీ వుత్సవాని కొచ్చాయి. ఉదాహరణకి స్వీడెన్ నిర్మించిన "నిల్స్ అద్భుత సాహసకృత్యాలు" రెండవరకి సాహస నౌకా యాత్రాన్ని చిత్రించే "దిపైయింగ్ క్లిప్పర్" అనే పశ్చిమ జర్మనీ చిత్రం.

12 వ శతాబ్దంలో అరబ్బులు మత యుద్ధోన్మాదులతో జరిపిన పోరాటాన్ని చిత్రించే 'సలాడిన్' అనే ఇతిహాసిక చిత్రాన్ని యునైటెడ్ అరబ్ రిపబ్లిక్కు పంపింది.

కేన్స్ చలనచిత్రోత్సవంలో ప్రథమ బహుమతి పొందిన 'చిరుతపులి' (లుసినో వైస్కాంట్ నిర్మాణం). 'వెస్ట్ సైడ్ స్టోరీ' (యునైటెడ్ స్టేట్సు). హిరోషిమా భాగుండెల్లో బల్లెం' (జపాన్)' బెర్నిబాల్' (ఫ్రాన్స్) మొదలైన చిత్రాలు యీ వుత్సవానికి వచ్చాయి.

మాస్కో చలనచిత్రోత్సవంలో ఐక్యరాజ్య సమితి కూడా పాల్గొంటోంది. కొన్ని లాటిన్ అమెరికన్ దేశాల విద్య, ఆర్థిక సమస్యలను చిత్రించే ఒక చిన్న చిత్రాన్ని పంపింది.

ప్రపంచమంతటా మాస్కో చలన చిత్రోత్సవం యెడల మంచి ఉత్సాహం కానవచ్చింది. 'పేస్టివల్ స్పూర్తిక్' 'సత్రిక సంపాదకవర్గం వివిధ దేశాల ఫిలిం ప్రముఖులనుండి శుభాభినందనలను అందుకుంది మెరవాన్లాద, అన్నమన్నియాని. రాఫ్ వల్లోని, మన్సిమొ గిరొట్టి, లుసీనా విన్సిన్కు, కింబోవాక్, గిలాలొబ్రిగిడా, నిల్ బాబా పంపానిని, మొదలైన వారినుండి శుభాకాంక్షలూ, స్వయంగా సంతరించిన ఫోటోలూ

చిత్రనిర్మాతలు యీ మాస్కో చలన చిత్రోత్సవాన్ని ప్రపంచ చలన చిత్రకళాభ్యుదయ శక్తుల సమీక్షగా భావించి హర్షిస్తున్నారు.



"దిల్ లియా దర్ద్ దియా" చిత్రంలో వహీదా రెహమాన్, దిలీప్‌కుమార్

"ఆగ్ ఔర్ పానీ" చిత్రంలో బల్‌రాజ్ సాహనీ



కౌసల్యవారి "మంచిరోజులు వస్తాయి" లో జగ్గయ్య జమున

ఉత్తమ్ చిత్రవారి "బిన్ బాదల్ బర్సాత్"లో నిషి

మాస్కోలో ఎహిమంత్రి తిమ్మరుసు ప్రదర్శన

ప్రస్తుతం మాస్కోలో జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ప్రదర్శించడానికి "గౌతమి పిక్చర్స్ వారు నిర్మించిన "మహామంత్రి తిమ్మరుసు" పంపింది ఈ చిత్రాన్ని రాష్ట్రపతి రజత పతకం కూడా ఇదివరకే లభించింది ఈ చిత్రం నిడివిని విదేశీయుల అభిరుచికి అనుగుణ్యంగా 18000 అడుగులనుంచి 9 500 అడుగులకి తగ్గించారు ఉన్న ఎనిమిది పాటలలో కొనుగిటిని మాత్రమే వుంచారు.

* * *

'బొబ్బిలి యుద్ధం'

విజయనగరాన్ని పదర్శించిన ఫ్రెంచి సైనికాధికారి బుస్సీ సైనిక దళాలు భారతీయులు అందరూ కలసి రాజవర్తికేసున్న భరతఖాట్యాన్ని పశికి తెలై చూస్తూంటారు. "నిమదేరమనపాయెరా" అనే పాట వారందరినీ తన్మయులను చేస్తుంది. అతడణంలో ఎవరికి వారు తమ తమ విద్యుక్తధర్మాలను మరచిపోయి లీనమై పోతారు.

రిపబ్లిక్ ప్రొడక్షన్స్‌వారి "బొబ్బిలి యుద్ధం" చిత్రంలోని ఈ నృత్య సన్నివేశాన్ని నిర్మాత దర్శకుడు పి. సీతారామ్, ఎల్. విజయలక్ష్మితో చిత్రీకరించారు. పాటను శ్రీశ్రీ వ్రాశారు. పి. సుశీల పాడింది ఎస్. రాజేశ్వరరావు సంగీతం సమకూర్చారు.

1857 లో భారతస్వాతంత్ర్య సమర ఆరంభానికి సరిగా ఒక శతాబ్దం ముందు 1757 లో బొబ్బిలి, విజయనగర పాలకులకు మధ్య ప్రెంచి పాలనను వ్యతిరేకిస్తూ యుద్ధం జరిగింది విజయనగరపాలకులకు ఫ్రెంచి దళాధిపతి బుస్సీ మద్దతునుంది. ఆ చరిత్ర ఆంధ్రులందరికీ సుపరిచితమే.

సీతారామ్ ఈ చిత్రంలో జమునతో రెండవ కథానాయకుడుగా నటిస్తున్నారు. ఎస్. టి రామారావు. ఎస్. వి రంగారావు, బాలయ్య, రాజబాబు, సుశ్శీల. ఎమ్ ఆర్. రాధ. రామమూర్తి ఎస్. జాలపరస్వతి మొదలైనవారు కూడా నటిస్తున్నారు. సీతారామ్ స్క్రీన్ ప్లేను వ్రాశారు. సీనియర్ సముద్రాల పర్యవేక్షణ క్రింద సంభాషణలను జి వెంకట్రావు వ్రాశారు. సంగీతం ఎస్. రాజేశ్వరరావు సమకూర్చుతున్నారు. ఛాయాగ్రాహకుడు కమల్ ఘోష్. ఇంతవరకు 9 రీళ్లు తయారయ్యాయి. ఐదు పాటలను చిత్రీకరించారు.

నగరంలో సినిమాలు

తెలుగు

పాకీజా	—	అనురాగం
అలంకార్	—	అనగా అనగా ఒక రాజు
దీపక్, అంజలి	—	అనుబంధాలు
అమర్, విజయలక్ష్మి	—	ఆప్తమిత్రులు
రాజేశ్వరి, కమల్	—	దేవసుందరి
రాహుల్, రీగల్	—	మహావీరభీమసేన
ఇస్కాన్, పెకెట్	—	లవకుశ

హిందీ

కశ్మీరంగ్	—	దిల్ ఏక్ మందిర్
మినర్వా	—	సాహెబ్ బీబీ ఔర్ గులాం
అజంతా	—	గంగా జమున
పర్వీన్	—	తాజ్‌మహల్
బ్యూటీ	—	కోహినూర్
రాయల్	—	భరోసా
అమరుర్	—	నర్తకి
ప్యారడైజ్	—	దిల్ దేకే దేఖో
దిలీప్ పాడ్	—	మొగల్ - ఎ - ఆజం
అశోక్	—	ఏక్ దిల్
నటరాజ్, స్టేట్	—	యా అల్లాసే, దేఖో మేరీ బాయ్
లిబర్టీ, ప్రభాత్, మనోహర్	—	కాన్ అప్నా కాన్ పరాయ

ఇంగ్లీషు

పాలస్	—	దిలాంగెస్ట్ డే
ఎలిసీ	—	దిట్రైమ్ ఆఫ్ ఎడాల్ఫ్ హిట్లర్
లెట్ పాలస్	—	సైకో
క్రిస్ ల్యాండ్	—	నాక్ ఆన్ వుడ్
	—	దియంగ్ వన్స్

నగరంలో సినిమాలు

తెలుగు

పాకీజా	—	అనురాగం
అలంకార్	—	అనగా అనగా ఒక రాజు
దీపక్, అంజలి	—	అనుబంధాలు
అమర్, విజయలక్ష్మి	—	ఆప్తమిత్రులు
రాజేశ్వరి, కమల్	—	దేవసుందరి
రాహుల్, రీగల్	—	మహావీరభీమసేన
ఇస్కాన్, పెకెట్	—	లవకుశ

హిందీ

కశ్మీరంగ్	—	దిల్ ఏక్ మందిర్
మినర్వా	—	సాహెబ్ బీబీ ఔర్ గులాం
అజంతా	—	గంగా జమున
పర్వీన్	—	తాజ్‌మహల్
బ్యూటీ	—	కోహినూర్
రాయల్	—	భరోసా
అమరుర్	—	నర్తకి
ప్యారడైజ్	—	దిల్ దేకే దేఖో
దిలీప్ పాడ్	—	మొగల్ - ఎ - ఆజం
అశోక్	—	ఏక్ దిల్
నటరాజ్, స్టేట్	—	యా అల్లాసే, దేఖో మేరీ బాయ్
లిబర్టీ, ప్రభాత్, మనోహర్	—	కాన్ అప్నా కాన్ పరాయ

ఇంగ్లీషు

పాలస్	—	దిలాంగెస్ట్ డే
ఎలిసీ	—	దిట్రైమ్ ఆఫ్ ఎడాల్ఫ్ హిట్లర్
లెట్ పాలస్	—	సైకో
క్రిస్ ల్యాండ్	—	నాక్ ఆన్ వుడ్
	—	దియంగ్ వన్స్

హిందీలో "మంచి మనసులు"

బాబుమువిస్ వారు నిర్మించిన "మంచి మనసులు" చిత్రాన్ని ఎవిఎమ్. ప్రొడక్షన్స్ వారు హిందీలో నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు కారాగణం ఎన్నిక ఇంకా జరగవలసి వుంది దర్శకత్వం ఎ భీమసింగ్ నిర్వహిస్తారని తెలుస్తోంది.

* * *

"బందిపోటు"

రాజ్యలక్ష్మివారి "బందిపోటు" ఆగస్టు రెండవ వారంలో విడుదలవుతుందని తెలుస్తోంది ఎన్ టి రామారావు రాజనాల కేలంగి కృష్ణకుమారి ఇవి నరోజ తమ చిత్రంలో ముఖ్య భూమికలు నిర్వహించారు. వాహినీస్టుడియోస్‌లో ఈ మధ్య రీ-రికార్డింగు జరిగింది దర్శకుడు విజయలక్ష్మి. కళను కృష్ణారావు నిర్వహించారు రాజ సొందర్యాలు కొన్నిటిని రంగులలో చిత్రీకరించారు.

"మూగమనసులు"లో ఔట్‌డోర్ దృశ్యాలు

బాబుమువిస్ వారి "మూగమనసులు" షూటింగు చురుకుగా సాగుతోంది.

సహజ సౌందర్యవతి అయిన పల్లెపడుచుగౌరిని దక్కించుకోడానికి రాజు, గోపి ఇద్దరు ఘర్షణ పడుతారు. దుర్మార్గుడైన రాజు, ఆమెగోపికి దక్కకుండా చేయడానికి శతవిధాల వప్రయత్నాలుపడుతాడు కాని గోపి అంత సులభంగా లొంగే ఘటంకాదు. వారిద్దరూ నిర్విరామంగా ఘర్షణపడతారు. చివరకు రాజు లొంగిపోతాడు. గౌరి సమక్షంలో తను లొంగిపోవడంతో గోపి మీద ద్వేషంరెచ్చిపోతుంది గోపినిఎలాగైనా హతమార్చి గౌరిని దేవట్టాలని కుయుక్తులుపన్నుతూంటాడు.

"మూగమనసులు" చిత్రంలోని ఈ సన్నివేశాలకు వాహినీ స్టూడియోస్ ఈ మధ్య దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు చిత్రీకరించారు. గోపిగా వాగేశ్వరరావు, రాజుగా బాగభూషణం, గౌరిగా జమున నటించారు. పాటలను "గౌరమ్మా నీ మొగుడు ఎవరమ్మా" అనే పాటను కూడా చిత్రీకరించారు.

ఇంతవరకు తయారైన 12 రీళ్ళలో 11 రీళ్ళ చిత్రం వరసాపురం, అమలాపురం, భద్రావలంలో గోదావరీ నదితీరాన నిర్మించారు. కెమెరాకు పి.ఎల్. రాయ్, సంగీతాన్ని మహాదేవన్ నిర్వహిస్తున్నారు.

* * *

"ఘర్ బసాకె దేఖో" షూటింగు దాదాపు పూర్తి

రత్నదీప్ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న పౌరాణిక చిత్రం "ఘర్ బసాకె దేఖో" షూటింగు పూర్తి కావచ్చింది ఈ మధ్య జరిగిన పదిరోజుల షూటింగులో మనోజ్ కుమార్, మెహమూద్, రాజశ్రీ పాల్గొన్నారు కిశోర్ సాహు దర్శకత్వం క్రింద బాలచంద్ర శుక్లక్షత్రి కంథాయ్ దావె నిర్మిస్తున్న ఈ చిత్రంలో తెలుగు నటి సావిత్రి, మనోజ్‌కుమార్. రాజశ్రీ, మహమూద్, శ్యామ, సుదేష్ మీనాముఖర్జీ, రణధీర్, లీలామిశ్రా లలితా పవార్, జానీ వాకర్ నటిస్తున్నారు సంభాషణలను, పాటలను రాజేంద్ర కృష్ణ వ్రాశారు. సంగీతం చిత్రగుప్త సమర్పించారు.

"బిన్ బాదల్ బర్సాత్"

ఉత్తమ్ చిత్ర వారి బిన్ బాదల్ బర్సాత్" ఆగస్టు మొదటి వారంలో విడుదలవుతుందని తెలుస్తోంది. ఆశా పరేఖ్, విశ్వజీత్, నిశి. పద్మ దేవ్ కిశన్ మహమూద్ మొదలైన వారు నటించిన ఈ చిత్రానికి జ్యోతి స్వరూప దర్శకత్వం వహించారు. షకీల్ వ్రాసిన పాటలకు హేమంత్ కుమార్ సంగీతం సమకూర్చారు. నిర్మాత ఎన్. సి. సిప్పి.

"ప్యార్ కియాతో డర్నాక్యా"

నిర్మాత, దర్శకుడు బి ఎస్. రంగా నిర్మిస్తున్న విక్రమ్ ప్రొడక్షన్స్‌వారి "ప్యార్ కియాతో డర్నాక్యా" నిర్మాణం పూర్తి కావచ్చింది, ఇందులో షమ్మీ కపూర్, బి సరోజా దేవి ముఖ్యభూమికలు నిర్వహిస్తున్నారు. కథను పండిట్ ముఖ్ రామ్ శర్మ వ్రాశారు షకీల్ బదాయుని వ్రాసిన పాటలకు రవి సంగీతం సమకూర్చారు. జంట నగరాలలో త్వరలో ప్రకాష్ పిక్చర్స్ వారిద్వారా విడుదలవుతుంది.

* * *

"సిరాజుద్దౌలా"

దర్శకుడు రచయిత రామచంద్ర ఠాకూర్ "సిరాజ్ ఉద్ దౌలా" జీవిత గాథను చలన చిత్రంగా నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. భారత్ భూషణ్ సిరాజ్ ఉద్ దౌలాగా నటిస్తాడు. షూటింగు వచ్చేనెలలో ఆరంభమవుతుంది లీలా నాయుడు కథానాయకి పాత్ర నిర్వహించవచ్చని తెలుస్తోంది సంగీతం మదన్ మోహన్ సమకూర్చుతారు.

"దిల్ లియా దర్ద్ దియా" చిత్రంలో వహీదా రెహమాన్, దిలీప్‌కుమార్

"ఆగ్ ఔర్ పానీ" చిత్రంలో బల్‌రాజ్ సాహనీ

"ఉత్తమనటి" గా సుచిత్రాసేన్ ఎన్నిక

మాస్కోలో జరుగుతున్న అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో ఉత్తమ నటిగా సుచిత్రాసేన్‌ను నిర్ణయించారు ఈమె నటించిన బెంగాలీ చిత్రం "సాత్ పకే బంధా" చిత్రం భారత దేశం తరపున పంపబడింది "దిగ్రేట్ ఎస్కేప్" అనే చిత్రంలో నటించిన హాలీవుడ్ నటుడు స్టీవ్ మెక్వీన్ ఉత్తమ నటుడుగా నిర్ణయించబడ్డాడు.

"కవ్వాలికి రాత్"లో రెండు ముషాయిరాలు

ప్రస్తుత "గంగాకి లెహరేం" చిత్రాన్ని నిర్మిస్తున్న నిర్మాత దేవికర్మ ఈ నెల మొదటి వారంలో "కవ్వాలికి రాత్" అనే మరొక చిత్రాన్ని ఆరంభించారు ఈ చిత్రానికి పి ఎల్, సంతోషి దర్శకత్వం వహిస్తున్నారు. కథను పాటలను మేవాసీ రిజ్వీ వ్రాశారు. సంగీతం అశ్వాల్ క్యురేషి సమకూర్చుతున్నారు. మొదటిరోజు షూటింగులో ఆశాభోస్లే, మహమ్మద్ రఫీ పాడిన 18 నిమిషాల కవ్వాలీ పాటను చిత్రీకరించారు. ఇందులో అకర్షణీయమైన నాలుగు కవ్వాలీలు, రెండు ముషాయిరాలు (కవిసమ్మేళనం) వుంటాయి.

* * *

ఈస్టమన్ కలర్‌లో "మేరె మహబూబ్"

నిర్మాత, దర్శకుడు హెచ్. ఎస్. రావేల్ నిర్మిస్తున్న ఈస్ట్‌మన్ కలర్ చిత్రం "మేరె మహబూబ్" పూర్తి కావచ్చింది. ఆగస్టు నెలలో విడుదలవుతుందని తెలుస్తోంది ఇందులో రాజేంద్రకుమార్, సోధ్రా, నిమ్మీ, అశోక్ కుమార్, అమీతా, ప్రాణ్, ముంతాజ్ బేగం, జానీవాకర్ నటించారు. షకీల్ బదాయుని వ్రాసిన పాటలకు నౌషాద్ సంగీతం సమకూర్చారు. ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాలు హైదరాబాదు నగరంలో చిత్రీకరించారు.

* * *

ఎడిటింగ్ దశలో 'జబ్ సె తుమ్హే దేఖా హై'

అమర్ చాయా వారి "జబ్ సె తుమ్హే దేఖా హై" షూటింగు పూర్తయింది. ఇప్పుడు ఎడిటింగు జరుగుతోంది. ఇందులో గీతాబాలి. ప్రదీప్‌కుమార్, విజయలక్ష్మి' దులారీ. సుందర్, మోహన్ ఛోటి, ఆగా మొదలైనవారు నటించారు. శైలేంద్ర, ఆనంద్ బక్షీ వ్రాసిన పాటలకు దత్తారామ్ సంగీతం సమకూర్చారు దర్శకుడు కేదార్ కపూర్, సమ్మీగపూర్, శశికపూర్, శ్యామ, కుమ్ కుమ్, ఓంప్రకాష్ తగవారీ చిరంతా ఒక కవ్వాలిపాట సన్నివేశంలో అగుపిస్తారు.

నేపాలోని అభోర్ జాతి ప్రజలు

(శేష పేజీ తరువాయి)

ధాలు కలిగి వున్నారు.

వర్తకం కోసం, పూజా సామాగ్రి కొనడానికి ఉత్సవ నిమిత్తం కొండజాతి ప్రజలు దీర్ఘకాలంగా మైదాన ప్రాంతాలలోని పట్టణాలకు రాకపోకలు సాగిస్తున్నా ఆ సంబంధాలు శాశ్వతమైనవే. ఎందుకంటే వారు తమ జీవితాలను తమ గూడేలోన్నే గడిపేవారు కాబట్టి. అట్టి సామాజిక వ్యవస్థగల కొండజాతి ప్రజలు, వారితోవున్న కొన్ని ఉపతెగల వారు కట్టు, బొట్టు వేషభాషలలోనూ ఎవరి ఆచారాలను వారు పాటిస్తూ వుండేవారు.

ఇటీవల రాకపోకల సౌకర్యాలు అభివృద్ధిచెందడంలో, అక్కడివివిధ తెగలకు చెందిన ప్రజల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందడమేగాక మిగతా భారత దేశంతో కూడ సంబంధాలు ఏర్పరచుకున్నారు.

మోదపాలు, ఆదిజాతి ప్రజలు

1947 లో నేను దిబ్రూగర్‌లో డిప్యూటీ కమిషనరుగా వున్నప్పుడు అబోర్ జాతికి చెందిన కొందరు ప్రజలు బజార్ పనిమీద వచ్చి వాళ్ళగ్రామంలో పాఠశాల స్థాపనకు సహాయ పడవల్సిందిగా నన్నుకోరారు. ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో నివసిస్తున్న వివిధ తెగల వారిలో అబోర్లు అభ్యుదయ కాములు. పానిఘాట్‌లో దీర్ఘకాలంగా ప్రధాన కార్యస్థానం వుంది. పడమట మిస్ యాంగులు కామోన్, పైరిబులు తోడీలు — అందరికీ కలిపి అబోర్ అనేది పాముదాయకవదం. వారందరూ నియాంగ్ పరిహద్దు మండల నివాసులు.

అస్సామీస్ భాషలో అబోర్ అన్న మాటకుఅటవికులు అని అర్థంటు. వ్రాశారు. అందువల్ల వారు ఆ పదాన్ని గర్హించి "ఆదిమ" గిరిజనులు అని పిలుచు నియాంగ్ మండలంలోని ఉత్తర ప్రాంతంలోకూడ మోంపాలు వున్నారు. వారుబౌద్ధులు. వారు ఎత్తైన శీతల ప్రాంతంలో మన్నందున దక్షిణాసగల అబోర్ జాతి వారి కంటె దట్టమైన ఉడుపులు ధరిస్తారు. అస్సాం మైదాన ప్రాంతంలో వర్తవహిస్తున్న బ్రహ్మాండమైన బ్రహ్మపుత్రానదిని టికెట్ లో ట్యాంగ్ పోలనీ, నియాంగ్ ప్రాంతంలో నియాంగ్ అనీ పిలుస్తారు. ఆదిమ జాతివారు మోంపాలు చూడడానికి మంగోలుల వలెవున్నా వారి నివాస ప్రాంతాల విషయంలో వేదాభిప్రాయాలున్నాయి.

మార్పిడి వ్యవసాయం

అక్కడి ప్రజల ప్రధాన వృత్తి వ్యవసాయము. అడవి భూములు భూసారాన్ని పుంజుకునే దృష్టితో ఒకసారి పంట వేసిన భూమిలో కొంత కాలము వరకూ మరొక పారి చేయక కొత్త భూమిలో పంటవేస్తూ వ్యవసాయం చేస్తారు. ఇప్పుడు ఒకే భూమిలో శాశ్వతంగా వ్యవసాయం సాగించే పద్ధతులు జరుగుతున్నాయి.

కొండజాతి ప్రజల అవసరాలు పరిమితంగానే వున్నందున వారి ఆర్థిక వ్యవస్థకూడ స్వయము సమృద్ధికలిగి వున్నది ఉప్పు. మాత్రం, ఇనుము కోసం మాత్రం వారు పొరుగు పట్టణాలకు వెళ్ళాలి.

కాని, ఈ ప్రాంతంలో పాఠశాలలు ఏర్పడడం. బయటి ప్రపంచముతో సంబంధాలు హెచ్చడంతో వారికి జాగరికత అబ్బింది. వారి ఇళ్ళలో రేడియోలు, బ్యాటరీ లైట్లూ, బూట్లూ సైకిళ్లూ సర్వసామాన్యమయ్యాయి.

ప్రజాసామ్యం సంప్రదాయాలు

బాహ్య ప్రపంచముతో సన్నిహిత సంబంధాలేర్పరుచుకోవడము ఫలితంగా వారి అభిప్రాయాలు కొన్ని మారినా, వారు తమ సంప్రదాయాలూ భావనూ విస్మరించలేదు. "నేపాంగ్" లనె గ్రామ సమితుల ద్వారా యీనాటికీ వారు తమ వివాదాలను పరిష్కరించుక